


**HANUMAN (SRI ANJINEYA SWAMY DANDAKAM)**

శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం ప్రభాదివ్యకాయం ప్రకీర్తిప్రదాయం భజే వాయుపుత్రం భజే వాలగాత్రం భజే ఉహం పవిత్రం భజే సూర్యమిత్రం భజే రుద్రరూపం భజే బ్రహ్మతేజంబటంచున్ ప్రభాతంబు సాయంత్రమీనామసంకీర్తనల్ చేసి నీరూపువర్ణించి, నీమీద నే దండకంబొక్కటింజేయ నూహించి, నీమూర్తినిన్ గాంచి, నీయందమున్నెంచి, నీదాసదాసుండనై, రామభక్తుండనై, నిన్ను నే గొల్చెదన్, నీకటాక్షంబునన్ జూచితే, వేడుకన్ జేసితే, నా మొురాలించితే, నన్ను రక్షించితే, అంజనాదేవిగర్భాన్వయా! దేవ! నిన్నెంచ నేనెంత వాడన్ దయాశాలివై చూచితే, దాతవై బ్రోచితే, దగ్గరన్ నిలిచితే, తొల్లి సుగ్రీవుకున్ మంత్రివై, స్వామికార్యార్థివై యుండి, శ్రీరామసౌమిత్రులం జూచి, వారిన్ విచారించి, సర్వేశు పూజించి, యబ్భానుజున్ బంటుగావించి, యవ్వాలినిన్ జంపి, కాకుత్స్థ స్వామిన్ దయాదృష్టి వీక్షించి, కిష్కింధకేతెంచి, శ్రీరామ కార్యార్థివై, లంకకేతెంచియున్,

లంకిణింజంపియున్, లంకనున్ గాల్చియున్, భూమిజన్ జూచి, యానందముప్పొంగ, నాయుంగరంబిచ్చి, యారత్న ముందెచ్చి, శ్రీరాముకున్నిచ్చి, సంతోషమున్‌గూర్చి, సుగ్రీవుడాయంగ దాజాంబ వంతాదులన్‌గూడి, యాసేతువున్ దాటి, వానరానీకముల్ పెన్మూకలై, దైత్యులన్ ద్రుంచగా, నా రావణుండంత కాలాగ్ని రూపోగ్రుడై, కోరి, బ్రహ్మాండమైనట్టి యాశక్తినిన్ వేసి, యా లక్ష్మణున్ మూర్ఛనొందింపగా నప్పుడేపోయి సంజీవనిన్ దెచ్చి, సౌమిత్రికిన్నిచ్చి ప్రాణంబు రక్షించియున్, కుంభకర్ణాదులన్ వీరులన్ బోరి, శ్రీరామబాణాగ్ని వారందరిన్ రావణున్ జంపగానంత లోకంబులానందమైయుండు నవ్వేళలోనన్ విభీషణాఖ్యున్ వేడుకన్ దోడుకన్వచ్చి, పట్టాభిషేకంబుచేయించి, సీతామహాదేవినిన్ దెచ్చి, శ్రీరాముతోజేర్చి, అయోధ్యకున్ వచ్చి, పట్టాభిషేకంబు సంరంభమై యున్న నీకన్ననాకెవ్వరున్ గూర్మిలేరంచు మన్నించినన్ రామభక్తి ప్రశస్తంబుగా నిన్ను

నీనామసంకీర్తనల్ చేసినన్ పాపముల్‌బాయవే? క్లేశముల్ దీరవే? భాగ్యముల్ గల్గవే ? సామ్రాజ్యముల్ సర్వసంపద్విశేషంబులున్ గల్గవే ? వానరాకార! ఓభక్తమందార! ఓపుణ్యసంచార! ఓధీర! ఓశూర! నీవే సమస్తంబునన్ వజ్రదేహంబునున్ దాల్చి, శ్రీరామ శ్రీరామ యంచున్ మన:పూతమై యెప్పుడున్ తప్పకన్ జిహ్వాయందుండినన్ దీర్ఘదేహాన త్రైలోక్యసంచారివై, రామ నామాంకితధ్యానివై బ్రహ్మవై, బ్రహ్మతేజంబునన్ బుట్టి, దేవా! హనూమంత! ఓంకారశబ్దంబులన్ క్రూరసర్వగ్రహానీకమున్ భూతబేతాళ సంఘాదిపైశాచులన్, శాకినీ, డాకినీ, మోహినీత్యాది దయ్యంబులన్, రోమఖండంబులన్ ద్రుంచి, కాలాగ్ని రుద్రుండవై బ్రహ్మప్రభా భాసితంబైన నీదివ్యతేజంబునున్ జూపితే, నా ప్రేమపున్నారసింహా! యటంచున్, దయాదృష్టివీక్షించి, నన్నేలు నాస్వామి నాథా! నమస్తే సదా బ్రహ్మచారీ! నమస్తే ప్రపూర్ణార్తి హారీ! నమో వాయుపుత్రా! నమస్తే నమస్తే నమ:.

Share with your friends and spread the Power of Hanuman – Jai Sri Rama Hanuman